**ఆకాశవాణి  హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేదీ: 05.06.2024** **సమయం: 19.05 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన మంత్రి మండలి సహచరులతో సహా రాష్ట్రపతికి రాజీనామా సమర్పించారు. న్యూఢిల్లీలోని ప్రధానమంత్రి నివాసంలో ఎన్.డీ.ఏ భాగస్వామ్య పక్షాల సమావేశం జరుగుతోంది.
2. 18వ లోక్‌సభ సభ్యులకు స్వాగతం పలికేందుకు లోక్‌సభ సచివాలం సిద్ధమైంది.
3. ఈరోజు ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.
4. నైరుతి రుతుపవనాలు - మధ్య అరేబియా సముద్రం,  మరి కొన్ని దక్షిణాది రాష్ట్రాలకు విస్తరించడానికి - పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని - వాతావరణ శాఖ తెలిపింది.

--------------

**REV. PM – RESIGNATION**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన మంత్రిమండలి సహచరులతో కలిసి ఉదయం రాష్ట్రపతికి రాజీనామా సమర్పించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడేవరకు పదవిలో కొనసాగాలని రాష్ట్రపతి ప్రధానమంత్రి నరేంద్ర మోదీకీ, ఆయన మంత్రి వర్గ సహచరులకు సూచించారు. (NSD)

--------------

**NDA MEETING**

న్యూఢిల్లీలోని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసంలో ఎన్.డీ.ఏ భాగస్వామ్య పార్టీల సమావేశం కొనసాగుతోంది. నరేంద్ర మోది నాయకత్వంలో మూడవసారి కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు సంబంధించిన కార్యాచరణపై ఈ సమావేశం జరుగుతోంది. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనతాదళ్ యూనైటెడ్ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నితీష్ కుమార్, లోక్ జనశక్తి పార్టీ రాంవిలాస్ పాశ్వాన్ వర్గం అధ్యక్షుడు చిరాగ్ పాశ్వాన్ తదితర ఎన్.డీ.ఏ భాగస్వామ్య పార్టీల నేతలు ఈ సమావేశానికి హాజరయ్యారు. (NSD)

--------------

**PREZ-CABINET DINNER**

పదవీకాలం ముగించుకుంటున్న కేంద్ర మంత్రివర్గానికి – రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు రాత్రి రాష్ట్రపతి భవన్ లో విడ్కోలు విందు ఇస్తున్నారు. ప్రధానమంత్రి ఈ ఉదయం తన కెబినెట్ మంత్రులతో కలిసి రాజీనామాను - రాష్ట్రపతి ముర్ముకు అందజేశారు. దాంతో రాష్ట్రపతి - 17వ లోక్ సభను రద్దు చేశారు. (NSD)

--------------

**LOK SABHA SECRETARIAT-18TH LOK SABHA**

18వ లోక్‌సభ సభ్యులకు స్వాగతం పలికేందుకు లోక్‌సభ సచివాలం సిద్ధమైంది. సభ్యులను స్వాగతించడానికి పలు చర్యలు తీసుకున్నట్టు సచివాలయం ఒక ప్రకటనలో తెలిపింది. కొత్తగా ఎన్నికైన లోక సభ సభ్యుల పేర్లు నమోదు చేయడంలో సమయాన్ని ఆదా చేసేందుకు పేపర్‌లెస్ డిజిటల్ ప్రక్రియను ఉపయోగించేందుకు, ఆన్ లైన పద్దతిలో -ఇంటిగ్రేటెడ్ సాఫ్ట్‌వేర్ అప్లికేషన్ ద్వారా ఈ సభ్యుల పేర్లు నమోదు చేస్తారని అలాగే ఎస్‌బిఐ బ్యాంకు ఖాతాని కూడా

ఏకకాలంలో తెరవడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు సచివాలం తెలియజేసింది. దీంతోపాటు లోక్ సభ సభ్యులకు శాశ్వత గుర్తింపు కార్డు, కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం కార్డులను జారీ చేస్తారని తెలిపింది. సభ్యులను స్వాగతిస్తూ ప్రతి సభ్యుడికి - భారత రాజ్యాంగానికి సంబంధించిన ప్రచురణలు, నియమాలు, కొన్ని ఇతర ఉపయోగకరమైన ప్రచురణలను హార్డ్ కాపీలలో సచివాలం అందిస్తుంది. విమానాశ్రయాలు, రైల్వే స్టేషన్లలో - గైడ్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు కూడా సచివాలయం తెలిపింది. అదనంగా, వెస్ట్రన్ కోర్ట్ ఎనెక్స్, హాస్టల్, రాష్ట్ర, యూనియన్ టెరిటరీ భవన్‌లు, గెస్ట్ హౌస్‌లలో – లోక్ సభ సభ్యులకు - రవాణా, వసతి కల్పిస్తారు. వైద్య సదుపాయం కల్పించేందుకు CGHS తరపు నుంచి సభ్యులకోసం నిరంతరం పనిచేస్తాయని కూడా సచివాలయం తెలియజేసింది. (NSD)

--------------

**ENVIRONMENT DAY**

ఈరోజు ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకుంటున్నారు. ముఖ్యమైన పర్యావరణ సమస్యల పైన అవగాహన పెంచి, కార్యాచరణ చేపట్టేలాగా ప్రోత్సహించేందుకు ఐక్యరాజ్య సమితి నేతృత్వంలో ప్రపంచ వ్యాప్తంగా ఈరోజు ఈ దినోత్సవం జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 1972లో మానవులకు సంబంధించిన పర్యావరణంపై స్టాక్ హోమ్ సదస్సు చర్చించిన అనంతరం ఐక్యరాజ్య సమితి సర్వ ప్రతినిధి సభ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ప్రకటించింది. 1973లో మొదటి పర్యావరణ దినోత్సవం జరుపుకున్న అనంతరం ప్రతి ఏడాది జూన్ 5వ తేదీన అంతర్జాతీయంగా పర్యావరణ అంశాలపై సహకారాన్ని పెంపొందించేందుకు ఈనాడు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఒక సందేశం ఇస్తూ... సుస్థిరత ఆధారంగా మెరుగైన ఒక హరిత ప్రపంచాన్ని నిర్మించేందుకు ప్రజలు సమిష్టిగా కృషి చేయాలని పేర్కొన్నారు. ధరిత్రిని కాపాడుకోవడం మన ప్రాథమిక బాధ్యత అని ఈరోజున మనం గుర్తు చేసుకోవాలని, వాతావరణంలో మార్పులు జీవితాలను, జీవనోపాధులను ప్రభావితం చేస్తున్నాయని అంటూ... రాష్ట్రపతి ముఖ్యంగా అణచివేతకు గురైన వర్గాలవారు ఇక్కట్ల పాలవుతున్నారని పేర్కొన్నారు. ఉప రాష్ట్రపతి, ప్రధానమంత్రి ఈ సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ

పర్యావరణ దినోత్సవ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ న్యూఢిల్లీలోని బుద్ధ జయంతి పార్కులో ఒక మొక్క నాటారు. దేశ వ్యాప్తంగా కోట్లాది మొక్కలు నాటేందుకు ప్రజా ఉద్యమంగా ఈ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కేంద్ర పర్యావరణ మంత్రి భూపేంద్ర యాదవ్, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

--------------

IMD-వాతావరణం

నైరుతి రుతుపవనాలు - మధ్య అరేబియా సముద్రంలోని కొన్ని ప్రాంతాలు, కర్ణాటక, దక్షిణమహారాష్ట్ర, తెలంగాణ, కోస్తా ఆంధ్ర ప్రదేశ్, దక్షిణ ఛత్తీస్‌గఢ్, దక్షిణాదిలోని కొన్ని ప్రాంతాలకు మరింత విస్తరించేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావంతో రానున్న రోజుల్లో ఈశాన్య ప్రాంతం, ఉప-హిమాలయన్ పశ్చిమ బెంగాల్, సిక్కింలో - ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. జమ్మూ కాశ్మీర్-లడఖ్-గిల్గిత్-బాల్తిస్తాన్-ముజఫరాబాద్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో కూడా రానున్న మూడు, నాలుగు రోజుల్లో ఇవే పరిస్థితులు ఉండే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. వచ్చే రెండు మూడు రోజుల్లో పంజాబ్, హర్యానా-చండీగఢ్-ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్‌లలో ఉరుములు, ఈదురుగాలులతో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని కూడా ఆ శాఖ తెలిపింది.

ఇదిలా ఉండగా, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్, పంజాబ్, హర్యానా, రాజస్థాన్, ఒడిశాలో రానున్న మూడు, నాలుగు రోజుల్లో వేడి పరిస్థితులు ఉండే అవకాశం వాతావరణశాఖ పేర్కొంది.

--------------

**WEATHER**

తెలంగాణ రాష్ట్రంలో వచ్చే ఐదు రోజుల్లో అక్కడక్కడ ఉరుములతో కూడిన తేలికపాటి వర్షాలు కురియవచ్చని వాతావరణశాఖ తెలిపింది. గత 24 గంటల్లో జగిత్యాల జిల్లాలో అక్కడక్కడ,

వికారాబాద్ జిల్లాలో భారీ వర్షాలు కురిశాయి. ఆదిలాబాద్ లో నిన్న అత్యధికంగా 40.6 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. (PN)

--------------

**FOOD GRAIN PRODUCTION**

2023-24లో దేశంలో మొత్తం ఆహారధాన్యాల ఉత్పత్తి మూడు వేల 288 లక్షల టన్నులకు పైగా ఉంటుందని అంచనా. వ్యవసాయ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ప్రధాన వ్యవసాయ పంటల మూడవ ముందస్తు అంచనాల ప్రకారం, మొత్తం వరి ఉత్పత్తి వెయ్యి 367 లక్షల టన్నులుగా ఉంటుందని అంచనా. కాగా, గోధుమ ఉత్పత్తి వెయ్యి 129 లక్షల టన్నులుగా అంచనా వేశారు. ఇది గత సంవత్సరం గోధుమ ఉత్పత్తి కంటే 23 లక్షల టన్నులు ఎక్కువ. కంది ఉత్పత్తి సుమారు 34 లక్షల టన్నులుగా ఉంటుందని అంచనా. ఇది గత సంవత్సరం ఉత్పత్తి కంటే 0.73 లక్షల టన్నులు ఎక్కువ. విస్తీర్ణం, ఉత్పత్తి, దిగుబడికి సంబంధించిన ముందస్తు అంచనాలలో ఖరీఫ్, రబీ, వేసవి సీజన్‌లు ఉన్నాయని మంత్రిత్వ శాఖ తెలిపింది. (NSD)

--------------

**DoT STARTUPS**

నాల్గోవిడత పారిశ్రామిక పరివర్తనలో భాగంగా అంకుర పరిశ్రమలతో కలిసి సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను బలోపేతం చేసేందుకు టెలికాం శాఖ ఒక కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇందుకోసం ఇండస్ట్రీ 4.0 బెస్ లైన సర్వే పేరుతో సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల నుంచి ప్రతిపాదనలను కోరుతుంది. (NSD)

--------------

**PKM SSP-I**

**05.06.2024**

**LOK SABHA- DISSOLUTION**

President Droupadi Murmu has dissolved 17th Lok Sabha today. Earlier, the Union Cabinet in its meeting held this afternoon advised the President to dissolve the 17th Lok Sabha with immediate effect.

**<><> DURGESH/1747**

**PKM SSP-I**

**05.06.2024**

**REV. NDA LEADERS MEETING**

NDA leaders today met at Prime Minister Narendra Modi residence in New Delhi. The meeting was to chalk out future course of action to form the new government at Centre after NDA emerged victorious in the Lok Sabha polls. Telugu Desam Party Chief, N Chandrababu Naidu, Janata Dal (United) Chief and Bihar Chief Minister, Nitish Kumar and Lok Janshakti Party (Ramvilas) Chief, Chirag Paswan and other leaders of the NDA constituents were present in the meeting.

**<><>DIWAKER/PHONE/DURGESH/1749**

**PKM SSP-I 05.06.2024**

**REV. PREZ-CABINET DINNER**

President Droupadi Murmu will host a farewell dinner for the outgoing Cabinet at Rashtrapati Bhawan today. Earlier, Prime Minister Narendra Modi tendered his resignation along with the Council of Ministers to President Murmu.

**<><>ARPITA/1658HRS**

**LOK SABHA SECRETARIAT-18TH LOK SABHA**

Lok Sabha Secretariat is ready to welcome Members of the 18th Lok Sabha. In a release, The Secretariat said that several measures have been taken to welcome the Members and ensure their seamless registration. In a view to save time and use paperless digital process, the registration of the newly elected Members shall be done through an online integrated software application. Special arrangements have also been made for simultaneous opening of SBI bank account, issuing of permanent Identity Card, Central Government Health Scheme Card to the newly elected Members on the spot. The Secretariat has ensured that the process will remain operational from eight in the morning to eight in the evening starting today till 14th June including, Saturdays and Sundays. It said while welcoming the Members, the Secretariat will provide each Member with a

set of publications relating to the Constitution of India, Rules, Directions and some other useful publications in hard copies. The Secretariat said that Guide posts have been set up at airports and railway stations. Additionally, Transit accommodation will be provided to members in western court annex, hostel, State and Union Territory bhawans and guest houses. Software based computerized system has been designed for allotment of transit accommodation to members. CGHS medical posts will also function on 24 into 7 basis for the members.

**<><>ARPITA/1802HRS**

**PKM SSP-I 05.06.2024**

**IMD-WEATHER**

Widespread light to moderate rainfall accompanied with thunderstorm and lightning is likely over North East region, Sub-Himalayan West Bengal and Sikkim during next seven days. India Meteorological Department (IMD) has said that similar conditions are also likely over Jammu Kashmir-Ladakh-Gilgit-Baltistan-Muzaffarabad, Himachal Pradesh and Uttarakhand during next three to four days. IMD said that light rainfall with thunderstorm and dust storm is very likely over Punjab, Haryana-Chandigarh-Delhi, Uttar Pradesh and Rajasthan during the next two to three days.

Meanwhile, Heat wave conditions are likely to prevail in Madhya Pradesh, Uttar Pradesh, Jharkhand, Punjab, Haryana, Rajasthan and Odisha during the next three to four days.

On Southwest monsoon, the weather department said, conditions are favourable for further advance of southwest monsoon into remaining parts of central Arabian Sea, remaining parts of Karnataka, some parts of south Maharashtra, some more parts Telangana and Coastal Andhra Pradesh, some parts of south Chhattisgarh and South Odisha, some more parts of West Central and Northwest Bay of Bengal in the next 3-4 days.

**<><>ARPITA/1803 HRS**

**PARAS FSP-I 05.06.2024**

**UPDATE PM-ENVIRONMENT DAY**

Prime Minister Narendra Modi today planted a sapling at the Buddha Jayanti Park in New Delhi under 'Ek Ped Maa Ke Naam' campaign organised on the occasion of World Environment Day. This campaign aims to be a one-of-its-kind mass movement to plant crores of trees across the country.
Union Environment Minister Bhupender Yadav and Delhi Lieutenant

Governor Vinai Kumar Saxena were also present with him.

**<><>PALLAVI/1109 HRS**

India Meteorological Department (IMD) has forecast rainfall accompanied thunderstorm, lightning and gusty winds over Northwestern part of the country for the next 4-5 days. The heat wave conditions with reduced intensity are likely to continue in isolated pockets over parts of Northwest and East India during the same period. The IMD said, in association with approaching western disturbance, isolated to scattered light rainfall accompanied by thunderstorm, lightning and winds gusting up to 40 kmph is very likely over Jammu, Kashmir, Ladakh, Gilgit, Baltistan, Muzaffarabad, Himachal Pradesh, Uttarakhand, Punjab, Haryana, Rajasthan and Uttar Pradesh till 8th of this month.

**PARAS FSP-I 05.06.2024**

**FOOD GRAIN PRODUCTION**

The total foodgrain production in the country is estimated at over three thousand 288 lakh tonnes in 2023-24. According to the third advance estimates of major agricultural crops released by Agriculture Ministry, the total Rice production is estimated at one thousand 367 lakh tonnes. The production of Wheat is estimated at over one thousand 129 lakh tonnes which is higher by over 23 lakh tonnes from previous year’s wheat production. The production of Tur is estimated at around 34 lakh tonnes, which is marginally higher by 0.73 Lakh tonnes from last year’s production. The Ministry said, this Advance Estimates of area, production and yield includes Kharif, Rabi and Summer season. This estimate has been primarily prepared on the basis of information received from State Agricultural Statistics Authorities.

<><>DIPENDRA/1121